# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం   తెలుగు దినపత్రిక

సంపుటి :02   సంచిక :67   మంగళవారం   02-12-2025   పేజీలు:4   వెల :2/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349



## హైదరాబాద్ వాసులకు శుభవార్త..

## మెట్రో కనెక్టివిటీ పనులకు రూ.125 కోట్లు విడుదల..



హైదరాబాద్ పాతబస్తీ మెట్రో రైలు కనెక్టివిటీ ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం రూ.125 కోట్ల నిధులను విడుదల చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో భాగంగా 'మెట్రో కనెక్టివిటీ టూ ఓల్డ్ సిటీ' పథకం కింద ఈ నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు మెట్రోపాలిటన్ ఏరియా అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ జీఓ జారీ చేసింది. మంజూరైన ఈ మొత్తాన్ని హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ (హ ఆ ఎం ల) ఖాతాకు మళ్లించనున్నారు. ఈ తాజా నిధుల విడుదల పాతబస్తీ మెట్రో విస్తరణ పనుల పురోగతికి దోహదపడనుంది. హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ వాసుల చిరకాల కల నెరవేరే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ఓల్డ్ సిటీ మెట్రో రైలు కనెక్టివిటీ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడానికి ప్రభుత్వం రూ.125 కోట్లను విడుదల చేస్తూ పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. మెట్రో కనెక్టివిటీని పాతబస్తీకి విస్తరించాలన్న లక్ష్యంలో భాగంగా.. 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో 'మెట్రో కనెక్టివిటీ టూ ఓల్డ్ సిటీ' పథకం కింద ఈ నిధులను కేటాయించడం జరిగింది. ఈ మేరకు మెట్రోపాలిటన్ ఏరియా అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (బడ్జెట్) శాఖ సోమవారం అధికారికంగా జీఓను జారీ చేసింది. మంజూరైన ఈ నిధులను సంబంధిత బడ్జెట్ కేటాయింపుల నుంచి విడుదల చేయాలని ప్రభుత్వం ట్రెజరీ శాఖ అధికారులను ఆదేశించింది. విడుదలైన మొత్తం రూ.125 కోట్లను నేరుగా హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఖాతాకు మళ్లించనున్నారు. పాతబస్తీ మెట్రో విస్తరణకు సంబంధించి గతంలో అనేకసార్లు ప్రకటనలు వచ్చినా.. తాజాగా నిధుల విడుదల జరగడం ఈ ప్రాజెక్టు పురోగతికి స్పష్టమైన సంకేతం. త్వరలోనే పనులు వేగవంతమై.. నిర్మాణ దశకు చేరుకోవచ్చని అధికార వర్గాలు భావిస్తున్నాయి. మెట్రో కనెక్టివిటీ పాతబస్తీలోని లక్షలాది మంది ప్రజల జీవితాలను మెరుగుపరుస్తుంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఉన్న తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం సమస్యలకు మెట్రో ఒక శాశ్వత పరిష్కారం చూపనుంది. మెట్రో అందుబాటులోకి వస్తే.. పాతబస్తీ వాసులు నగరంలోని ఇతర ప్రాంతాలకు సులభంగా, వేగంగా చేరుకోగలుగుతారు. ఇది వారి ఉపాధి అవకాశాలను పెంచడంతోపాటు, స్థానిక వాణిజ్య కార్యకలాపాలను ప్రోత్సహిస్తుంది. పాతబస్తీలోని చార్మినార్, ఇతర చారిత్రక కట్టడాలను సందర్శించే పర్యాటకుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఏ ఏరియాకైనా కాస్త ట్రాఫిక్ ఏర్పడినా వెళ్లే అవకాశం ఉంటుందేమో గానీ.. పాత బస్తీకి వెళ్లాలంటే మాత్రం సామాన్యుడికి చుక్కలు కనిపిస్తాయి. అంతలా ఆ రూట్లలో ట్రాఫిక్ ఉంటుంది. దీనికి మెయిన్ కారణం.. రోడ్ల వెడల్పు లేకపోవడం. రోడ్లను విస్తరించాలంటే.. అడుగడుగునా.. ఆలయాలు, మసీదులు, నిజాం కాలం నాటి పెద్ద పెద్ద భవనాలే దర్శనమిస్తున్నాయి. దీంతో అధికారులు ఆ రోడ్లను విస్తరించలేకపోవడంతో.. ప్రస్తుతం ట్రాఫిక్ రద్దీ విపరీతంగా ఉంటుంది. అయితే ప్రస్తుతం మెట్రో కనెక్టివిటీతో ఆ కష్టాలకు చెక్ పెట్టే అవకాశం దొరికింది.

## కూచిపూడి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా కాసాని సంధ్య వెంకటేశ్వర్లు నామినేషన్ దాఖలు.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, కూచిపూడి. డిసెంబర్ 01 ( గురునాథం జిల్లా బ్యూరో) :- కోదాడ మండల పరిధిలోని కూచిపూడి గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి కాసాని సంధ్యా వెంకటేశ్వర్లు సోమవారం కూచిపూడి నుండి పెద్ద ఎత్తున ఊరేగింపుగా కాపుగల్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి కాసాని సంధ్య వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గ్రామప్రజలు గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు గ్రామంలో ఉన్న అనేక సమస్యలు మౌలిక సమస్యలు ఏర్పాటుకు నిరంతరం పాటుపడి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శేషు, శెట్టి బాబురావు, చాప తిరుపతి, శెట్టి చంద్రయ్య, రామకృష్ణ, రాముడు, శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, తెలగోర్ల గంగయ్య, తెలగోర్ల కొండా, పురం శెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## భిక్యా తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వాంకడోత్ లక్ష్మి, నాగేశ్వరరావు.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, భీక్య తండా. డిసెంబర్ 01 ( గురునాథం జిల్లా బ్యూరో) :- కాంగ్రెస్ పార్టీలో 40 సంవత్సరాలుగా పార్టీ జెండా పట్టుకొని నడిచినటువంటి వ్యక్తి మాజీ సర్పంచ్ వాంకుడోత్ భాషా వారి కోడలు బిక్యా తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా వాంకడోత్ లక్ష్మీ నాగేశ్వరరావు సోమవారం గణపవరం గ్రామం నందు మాజీ సర్పంచ్ అంబేద్కర్ ఆధ్వర్యంలో మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా వాంకుడోత్ లక్ష్మీ నాగేశ్వరావు మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధికై కృషి చేస్తానని మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహాయ సహకారాలతో గ్రామ అభివృద్ధికై పోరాడి గ్రామ అభివృద్ధికై నడుస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో భానోత్ రెడ్యా నాయక్, వాంకుడోత్ భాష నాయక్, గుగులోతు రాంసింగ్, గూగుల్ కోటేశ్వరరావు, భూక్య వెంకటేశ్వర్లు, వాంకుడోత్ సైదా తదితరులు మహిళలు వాటి కార్యకర్తలు నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## గణపవరం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పిడమర్తి రోజా శ్రీనివాస్ నామినేషన్ దాఖలు.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, గణపవరం. డిసెంబర్ 01 ( గురునాథం జిల్లా బ్యూరో) :- ది. 01-12-2025 న సోమవారం సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం గణపవరం గ్రామంలో, గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పిడమర్తి రోజా శ్రీనివాస్ గణపవరం మాజీ సర్పంచ్ పొట్ట శ్రీ విజయ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఊరేగింపుతో విచ్చేసి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా సోదరిమణులు పాల్గొని వారి ఆధ్వర్యంలో సర్పంచ్ అభ్యర్థిగా పిడమర్తి రోజా శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేయడమైనది. ఈ కార్యక్రమంలో పొట్ట శ్రీ విజయ కిరణ్ కుమార్ మాజీ సర్పంచ్, పోశం ఏడుకొండలు, పోశం నరసింహారావు, ముడియాల వెంకటరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు, పోశం పూర్ణయ్య, వల్లపుదాసు రామకృష్ణ, పొట్ట నరేష్, సురగాని కొండల్, బొర్రా దుర్గారావు, పెడమర్తి ప్రసాద్, పిడమర్తి జైపాల్, పిడమర్తి సతీష్, సాయిని వెంకటేశ్వర్లు, బాల బోయిన సైదా, మహిళా సోదరులు, వరలక్ష్మి, కవిత, అరుణ, కర్ణ, విజయ శ్రీ, నాగమణి, శృతి, విజయలక్ష్మి, మరియు గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తొగర్రాయి బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా బాలేబోయిన ఉమా పెద్ద వెలాద్రి నామినేషన్ దాఖలు.





క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, తొగర్రాయి. డిసెంబర్ 01 ( గురునాథం జిల్లా బ్యూరో) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం తోగరాయి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి బాలే బోయిన ఉమా పెద్ద యాలాద్రి సోమవారం తొగర్రాయి నుండి పెద్ద ఎత్తున ఊరేగింపుగా గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా తొగర్రాయి మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బాలబోయిన ఉమా పెద్ద వేలాద్రి ని. గ్రామ ప్రజలు గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. గ్రామంలో ఉన్న అనేక సమస్యలు మౌలిక సమస్యలు ఏర్పాటుకు నిరంతరం పాటుపడి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలే బోయిన ఉమా పెద్ద వేలాద్రి, మాజీ సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ గాయం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాసరావు, బాలే బోయిన బాలరాజు, తొగర్రాయి మాజీ సర్పంచ్ రామారావు, ఎస్ కే. లాలు, అమరబోయిన ఉపేందర్, తిరుపతయ్య, మునగ మధు, పోతురాజు నాగేశ్వరరావు, మరియు బిఆర్ఎస్ పార్టీ గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా సోదరీమణులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్లకుంట కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోలంపల్లి మస్తాన్ నామినేషన్ దాఖలు.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, రెడ్ల కుంట. డిసెంబర్ 01 ( గురునాథం జిల్లా బ్యూరో) :- కోదాడ మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోలంపల్లి మస్తాన్ సోమవారం రెడ్లకుంట నుండి పెద్ద ఎత్తున ఊరేగింపుగా కాపుగల్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి పోలంపల్లి మస్తాన్ మాట్లాడుతూ గ్రామప్రజలు గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. గ్రామంలో ఉన్న అనేక సమస్యలు మౌలిక సమస్యలు ఏర్పాటుకు నిరంతరం పాటుపడి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనగాల నాగేశ్వరరావు, సాదినేని అప్పారావు, కునుగుంట్ల శ్రీనివాసరావు, మల్లెల పుల్లయ్య, కొండా మురళీకృష్ణ, జాస్త రామారావు, పిడమర్తి బ్రహ్మం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## అల్వాలపురం సర్పంచ్ అభ్యర్థిగా పోతురాజు సత్యనారాయణ నామినేషన్ దాఖలు.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, అల్వాల పురం. డిసెంబర్ 01 ( గురునాథం జిల్లా బ్యూరో ) :-మండల పరిధిలోని అల్వాలపురం గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థి పోతురాజు సత్యనారాయణ అల్వాల పురం నుండి ర్యాలీ నిర్వహించి సోమవారం గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి బత్తిని హనుమంతరావు మాట్లాడుతూ, అల్వాల పురం గ్రామ ప్రజలు. పోతురాజు సత్యనారాయణ ను గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాడని తెలిపారు. గ్రామంలో ఉన్న అనేక సమస్యలు మౌలిక సమస్యలు పరిష్కారానికి నిరంతరం పాటుపడి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి బతినేని హనుమంతరావు, సహాయ కార్యదర్శి పోతురాజు రాజేశ్వరరావు, ఇర్ల నర్సిరెడ్డి, పోతురాజు హరికృష్ణ, గొటేముక్కల కోటి నారాయణ, బద్రి శెట్టి వెంకటనారాయణ ,కంబాల స్వామి, బండారు శ్రీను ,మాతంగి ప్రభాకర్ రావు, గోసు గోపి, కంబాల అప్పారావు, గోసు నాగరాజు , రాయపూడి కాటమరాజు, గోసు నగేష్, మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## # 90´S సీక్వెల్ టైటిల్ గ్లింప్స్ రిలీజ్..



బేబీ' సినిమాతో హిట్ పెయిర్‌గా నిలిచిన ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య మరోసారి 'ఎపిక్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. 'చ90%ం% ఏ మిడిల్ క్లాస్ బయోపిక్' ఫేమ్ ఆదిత్య హాసన్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ తాజాగా విడుదలైంది. విభిన్నమైన కథాంశంతో, ఆసక్తికరమైన సన్నివేశాలతో ఈ చిత్రం ఆకట్టుకుంటుందని తెలుస్తోంది. శేఖర్ కమ్ముల సినిమాల్లో హీరోలాంటి అబ్బాయికి, సందీప్ రెడ్డి వంగా సినిమాల్లో హీరోలాంటి అమ్మాయికి మధ్య జరిగే ప్రేమకథ ఇదని పేర్కొన్నారు. ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య హీరోహీరోయిన్లుగా నటించిన 'బేబీ' సినిమా బాక్సాఫీస్ దగ్గర కల్ట్ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. దీని తర్వాత వీరిద్దరి కాంబోలో అనౌన్స్ చేసిన ఓ మూవీ పట్టాలెక్కకుండానే అటకెక్కింది. అయితే ఇప్పుడు లేటెస్టుగా ఆనంద్ - వైష్ణవి మరోసారి జత కట్టారు. 'చ90%ం% ఏ మిడిల్ క్లాస్ బయోపిక్' ఫేమ్ ఆదిత్య హాసన్ దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. తాజాగా మేకర్స్ ఈ మూవీ టైటిల్‌ని ప్రకటిస్తూ, గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య కొత్త సినిమాకి 'ఎపిక్' (ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్) అనే టైటిల్ ఫిక్స్ చేశారు. టైటిల్ గ్లింప్స్ ఆసక్తికరంగా ఉంది. వైష్ణవి ఫారిన్ లో మాస్టర్స్ పూర్తి చేయగా.. తెలుగు ఆచారం ప్రకారం నెక్స్ట్ పెళ్లి చేసుకోవాలని ఆమె ఫ్రెండ్స్ అంటారు. అయితే తనకు పెళ్లంటే ఇష్టం లేదని చెప్పిన వైష్ణవి.. తన పేరెంట్స్ కోసం తప్పక చేసుకుంటానని చెబుతుంది. తనకు కాబోయే భర్తలో కొన్ని లక్షణాలు ఉండాలని మంచి డ్రెస్సింగ్ సెన్స్ ఉండాలి.. గుడ్ కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండాలి.. బ్యూటిఫుల్ మ్యూజిక్ టేస్ట్ ఉండాలి.. చదువుల్లో మంచి ఇంటెలిజెంట్ అయ్యుండాలి అంటూ తను కోరుకునే అబ్బాయిలో ఉండాల్సిన క్వాలిటీస్ గురించి వైష్ణవి వివరిస్తుంది. అప్పుడే దానికి పూర్తి భిన్నంగా ఉండే ఆనంద్ దేవరకొండ సీన్ లోకి ఎంట్రీ ఇస్తాడు. కాన్వొకేషన్ కి కాస్ట్యూమ్ పార్టీకి వచ్చినట్లు డిఫరెంట్ గెటప్ లో వచ్చిన తన స్నేహితులను ఆశ్చర్యపరుస్తాడు. విదేశాల్లో చొక్కా లేకుండా, భుజంపైన గొంగడి వేసుకొని, అడ్డ పంచెను గోచీగా పెట్టుకొని, కాళ్లకు గజ్జెలు కట్టుకొని, చేతిలో కర్ర పట్టుకొని నడుచుకుంటూ వస్తాడు ఆనంద్ దేవరకొండ. అతన్ని చూసిన వైష్ణవి తనకు నచ్చినవాడు దొరికేశాడని చెప్పడంతో 'ఎపిక్' టైటిల్ గ్లింప్స్ ముగిసింది. 'ఇది శేఖర్ కమ్ముల సినిమాల్లో హీరోలాంటి అబ్బాయికి, సందీప్ రెడ్డి వంగా సినిమాల్లో హీరోలాంటి అమ్మాయికి మధ్య జరిగే ప్రేమకథ' అంటూ ఆనంద్ సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాడు. 'ఎపిక్' చిత్రన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ %డ% ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ పై సూర్యదేవర నాగ వంశీ %డ% సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం సమకూరుస్తున్నారు. అజీమ్ మహ్మద్ సినిమాటోగ్రఫీ నిర్వహించగా.. నవీన్ నూలి ఎడిటింగ్ చేస్తున్నారు. ఈ చిత్రానికి ఫణి కె వర్మ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా.. వెంకట్ ఉప్పుటూరి, వీఎమ్ఆర్ సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

## విరాట్ కోహ్లి సిస్టర్ ఫైర్ స్టోరీ..




విరాట్ కోహ్లి సోదరి భావ్నా కోహ్లి చేసిన ఒక ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రాంచీ వన్డేలో కోహ్లి, రోహిత్ అద్భుత ప్రదర్శన తర్వాత ఆమె పెట్టిన పోస్ట్‌లోని 'ఐ ఫ్ వై కే వై కే' అనే వ్యాఖ్య చర్చనీయాంశమైంది. టెస్టుల నుంచి వైదొలిగిన ఈ జోడీ వన్డేల్లో ఫామ్‌పై హెడ్ కోచ్, చీఫ్ సెలెక్టర్ తరచూ చేస్తున్న వ్యాఖ్యల నేపథ్యంలో ఈ పోస్ట్ ప్రాధాన్యత సంతరించుకుంది. బీసీసీఐ ఈ గ్యాప్‌ను పూడ్చేందుకు సమావేశం ఏర్పాటు చేసింది. భారత క్రికెట్‌పై రోహిత్ శర్మ - విరాట్ కోహ్లి ప్రభావం ఎంత ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ ఇద్దరు ఆటగాళ్లు క్రీజులో ఉన్నారంటే ఆ రోజు ఆట మనదే అని ఫ్యాన్స్ గుండె మీద చెయ్యి వేసుకుంటారు. ముఖ్యంగా టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇచ్చిన తర్వాత ఈ లెజెండ్స్ ఆటతీరులో చాలా మార్పు వచ్చింది. అనవసర షాట్లకు యత్నించకుండా ఎంతో పర్ఫెక్ట్ గేమ్ ప్లాన్‌తో బరిలోకి దిగుతున్నారు. రాంచీ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన మొదటి వన్డేలో విరాట్ కోహ్లి సెంచరీ చేయగా, రోహిత్ శర్మ హాఫ్ సెంచరీ చేశాడు. సిడ్నీలో ఇదే జంట అవుట్ కాకుండా మ్యాచ్‌ని ఒంటిచేత్తో గెలిపించింది. ఆ మ్యాచ్‌లో రోహిత్ సెంచరీ చేస్తే, విరాట్ హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. అయితే ఈ సక్సెస్‌ఫుల్ బ్యాటర్లపై విరాట్ కోహ్లి సోదరి చేసిన ఆసక్తికర పోస్టు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విరాట్ కోహ్లి సోదరి భావ్నా కోహ్లి ధింగ్రా ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ఇప్పుడు సోషల్ మీడియాలో దుమారం రేపుతోంది. రాంచీ మ్యాచ్ అనంతరం విరాట్ కోహ్లి - రోహిత్ శర్మ ఫొటోని స్టోరీగా పెట్టిన భావ్నా, దానికి ఫైర్ సింబల్ కూడా ఇచ్చింది. ఆ తర్వాత విన్నింగ్ సెలబ్రేషన్స్‌లో రోహిత్ - కోహ్లి కనిపించేలా 'వెల్ డన్ ఇండియా' ఈ సండే అదిరిపోయింది అంటూ పోస్ట్ చేసింది. ఇంతవరకు అంతా బాగానే ఉన్నా ఈ స్టోరీలోనే ఐ ఫ్ వై కే వై కే అనేది కూడా రాసుకొచ్చింది. ఐ ఫ్ వై కే వై కే అంటే ఇఫ్ యు నో, యూ నో.. తెలుగులో తెలివి ఉన్నోళ్లకే ఇది అర్థమవుతుంది అని దానర్థం. వన్డేల్లో రో-కో తమ అద్భుత ఫామ్ చూపిస్తున్న సమయంలో భావ్నా కోహ్లి చేసిన పోస్టు మరింత చర్చకు దారి తీసింది. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన ఈ జంట, ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు ముందు తొలుత రోహిత్ శర్మ గుడ్ బై చెప్పగా.. ఆ వెంటనే కోహ్లి కూడా టెస్టులకు రిటైర్మెంట్ చెప్పేశాడు. ఐసీసీ వన్డే వరల్డ్ కప్ 2027 కోసం తామిద్దరం ఎదురుచూస్తున్నట్లు ఇప్పటికే చాలా సార్లు చెప్పినా.. టీమిండియా హెడ్ కోచ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అగార్కర్ మాత్రం.. వీరి వన్డే భవిష్యత్ వాళ్ల ప్రదర్శన మీదే ఆధారపడి ఉందంటూ బహిరంగంగానే ఎన్నోసార్లు చెప్పారు. రోహిత్ - కోహ్లి ఇద్దరికీ అగార్కర్, గంభీర్‌తో గ్యాప్ వచ్చినట్టు భావించిన బీసీసీఐ ఈ విషయాన్ని చాలా త్వరగా పరిష్కరించాలని పూనుకుంది. ఈ మేరకు రాయ్‌పూర్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగే రెండో వన్డే సమయంలోనే టీమిండియాలో ఇటీవల నెలకొన్న గ్యాప్స్ అన్నింటిని పూరించేందుకు ప్రత్యేక సమావేశం కూడా ఏర్పాటు చేసింది. ఆ మీటింగ్ తర్వాత అన్నీ చక్కదిద్దుకుంటాయని అందరూ భావిస్తున్నారు.

## సమంత ఈ విధానంలో పెళ్లి చేసుకోడానికి కారణమేంటి?







అక్కినేని నాగ చైతన్యతో విడాకుల తర్వాత, సమంత రూత్ ప్రభు 'ది ఫ్యామిలీ మ్యాన్' డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో కొత్త జీవితాన్ని ప్రారంభించింది. కోయంబత్తూర్‌లోని ఈశా ఫౌండేషన్‌లో భూత శుద్ధి పద్ధతిలో వీరి వివాహం జరిగింది. ఈ సంప్రదాయ వివాహం గురించి, సమంత ఈ పద్ధతిని ఎంచుకోవడానికి గల కారణాల గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. అగ్ర కథానాయిక సమంత రూత్ ప్రభు కొత్త జీవితాన్ని ప్రారంభించింది. కొన్నేళ్ల క్రితం హీరో అక్కినేని నాగ చైతన్యతో విడాకులు తీసుకున్న సామ్.. తాజాగా 'ది ఫ్యామిలీ మ్యాన్' డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టింది. గత కొంతకాలంగా రాజ్ తో డేటింగ్ లో ఉన్నారనే వార్తలకు అఫీషియల్ గా ఫుల్ స్టాప్ పెట్టేసింది. వీళ్లిద్దరి వివాహం సోమవారం ఉదయం కోయంబత్తూర్‌లోని ఈశా ఫౌండేషన్ యోగా సెంటర్‌లో ఉన్న లింగ భైరవి దేవాలయంలో జరిగింది. వీరి పెళ్లికి సంబంధించి ఓ ఆసక్తికరమైన విషయం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రాజ్ నిడిమోరుని పెళ్లి చేసుకున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రకటించిన సమంత.. 1-12-2025 అని మ్యారేజ్ డేట్ ని పోస్ట్ చేసింది. వెడ్డింగ్ ఫోటోలను కూడా షేర్ చేసింది. ఈ నేపథ్యంలో కొత్త జంటకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈశా ఫౌండేషన్ ఓ ప్రకటన విడుదల చేసింది. సామ్ - రాజ్ భూత శుద్ధి వివాహం చేసుకున్నట్లు తెలిపింది. ఇరువురి కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో జరిగిన ఈ వివాహ వేడుకను అనాదిగా వస్తున్న యోగ సంప్రదాయం ప్రకారం నిర్వహించారని ఈశా సంస్థ తమ ప్రకటనలో పేర్కొంది. భూత శుద్ధి పద్ధతిలో సమంత పెళ్లి జరిగిందని ఈశా ఫౌండేషన్ ప్రకటించడంతో, ఇప్పుడు అందరి దృష్టి ఈ సంప్రదాయంపై పడింది. అసలు భూతశుద్ధి వివాహం అంటే ఏంటో తెలుసుకోడానికి నెటిజన్లు ఆసక్తి కనబరుస్తున్నారు. ఇంటర్నెట్‌లో తెగ సెర్చ్ చేస్తున్నారు. స్వతహాగా క్రిస్టియన్ అయిన సమంత.. భూత శుద్ధి పద్ధతిలో పెళ్లి చేసుకోడానికి కారణమేంటి? అని ఆరాలు తీస్తున్నారు. భూత శుద్ధి అనేది పురాతన వివాహ ఆచారం. ఇది యోగ సంప్రదాయ విధానంలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతోన్న అత్యంత పవిత్రమైన వివాహ పద్ధతి. తమిళనాడులోని కోయంబత్తూరులో సద్గురు స్థాపించిన ఈశా ఫౌండేషన్ ఈ వివాహాలను నిర్వహిస్తోంది. పేరుకు తగ్గట్లుగానే ఆలోచనలు, భావోద్వేగాలు, భౌతికతకు అతీతంగా భార్యాభర్తల మధ్య లోతైన బంధాన్ని ఏర్పరిచేందుకు ఈ వివాహ ప్రక్రియ రూపొందించబడిందని చెబుతారు. లింగ భైరవి ఆలయాల్లో పంచ భూతాల శుద్ధీకరణ ద్వారా ఇద్దరు వ్యక్తులు వివాహ బంధంతో ఒక్కటి కావడమే భూత శుద్ధి వివాహం అని తెలుస్తోంది. భూత శుద్ధి విధానంలో సాధారణంగా హిందూ జంటలకు చేసే సంప్రదాయ మంత్రోచ్చారణలతోపాటు వధూవరుల శరీరం, మనసు, జీవశక్తి స్థాయులను సమన్వయం చేసే యోగ క్రతువులు కూడా నిర్వహిస్తారట. ఇటీవల హిందీ సీరియల్ స్టార్స్ జియా మనేక్, వరుణ్ జైన్ కూడా ఇదే పద్ధతిలో పెళ్లి చేసుకున్నారు. ఇప్పుడు సమంత - రాజ్ ఇభూత శుద్ధి విధానంలో వివాహం చేసుకున్నారు. వారి దాంపత్య ప్రయాణంలో సామరస్యం, శ్రేయస్సు, ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా దేవీ అనుగ్రహాన్ని ప్రసాదిస్తుందని ఈశా ఫౌండేషన్ తమ ప్రకటనలో తెలిపింది.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com